# కాంగ్రెస్, బీజేపీల్లో అంతర్గత కుమ్ములాటలే



కాలనీవాసులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 31 : సీఎం అభ్యర్థులపై సైతం కనీస స్పష్టత లేని కాంగ్రెస్, బీజేపీలకు అంతర్గత కుమ్ములాటలే ఉంటాయని, టికెట్ల కేటాయింపుల నుంచే ఆ పార్టీల్లో వ్యతిరేకత ప్రారంభం కావడాన్ని ప్రజలు గమనిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని రణదీవేనగర్ కాలనీలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెసోతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల తీరును వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోవ రవి, గణేశ్, నాయకులు పర్వీన్ ఫెరోజ్, మహేందర్ పాల్గొన్నారు.

# మూడోసారి బీఆర్ఎస్ పార్టీదే అధికారం

- ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్
- ఇంద్రవెల్లి మండలంలో విస్తృతంగా ప్రచారం



ఇంద్రవెల్లి: మాట్లాడుతున్న ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్

ఇంద్రవెల్లి, అక్టోబర్ 31 : రాబోవు ఎన్నికల్లో మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయేనని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని పద కొండు గ్రామాల్లో పర్యటించారు. స్థానికులతో సమావేశమవుతూ ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టోని అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో తనను గెలిపిస్తే తమకు సేవ చేస్తానన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, పీఏసీఎస్ చైర్మన్, మండలాధ్యక్షుడు డోంగ్రే మారుతి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు అంజాద్, మండల కో-ఆప్షన్ సభ్యుడు మిర్జాజిలానీబేగ్, బీఆర్ఎస్ మండల కో-ఆర్డినేటర్ సూఫియాన్ పాల్గొన్నారు.



ఉట్నూర్: సాలేవాడలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ముమ్మరంగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం

ఉట్నూర్, అక్టోబర్ 31 : ఉట్నూర్ మండలం సాలేవాడ గ్రామంలో వైస్ ఎంపీపీ దావుల రమేశ్ ఆధ్వర్యంలో మంగళవారం ముమర్మంగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని గల్లీగల్లీల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్‌నాయక్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణిరాజేశ్, సింగరే భారత్ ఉన్నారు.

## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

భీంపూర్, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ అన్నారు. మంగళవారం బేల్సరిరాంపూర్‌లో నాయకులతో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో చిచ్చు పెట్టిన కాంగ్రెస్

ఎదులాపురం, అక్టోబర్ 31 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి పదేళ్లలో అంచెలంచెలుగా అన్ని రంగాల్లో విజయాలతో దూసుకుపోతుంటే రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ చిచ్చుపెడుతుందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపణలు, దాడులు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా బరిలోకి దిగితే ఆయనపై పాశవికంగా దాడి నీచమైనదన్నారు. డీసీసీబీ డైరెక్టర్ పరమేశ్వర్, సలీంపాషా, నాయకులు ఉదయ్ కుమార్ , పోతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం పరిశీలన

ఉట్నూర్, అక్టోబర్ 31 : ఉట్నూర్ ఆర్డీవో కార్యాలయాన్ని మంగళవారం ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ నెల 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు, భద్రత తరితర విషయాలపై చర్చించారు. ఆయన వెంట ఉట్నూర్ డీఎస్పీ నగేందర్ గౌడ్, సీఐ రామకృష్ణ, ఎస్ఐ మనోహర్, సిబ్బంది ఉన్నారు.

## గిరిజన చిన్నారి హత్యపై విచారణ కమిటీ ఏర్పాటు

మండలంలోని భింజీగూడ గ్రామంలో పత్తి చేనులో కాపలాకు వెళ్లిన చిన్నారి హత్యపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. ఇప్పటికే ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి గ్రామస్తులతో పాటు ఆదివాసీ పెద్దలతో మాట్లాడారు, ఆయన కేసును వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు. తాజాగా ఉట్నూర్ సీఐ రామకృష్ణ టీం, సీసీఎఫ్ ఇన్‌స్పెక్టర్ టీం, ఆదిలాబాద్ రూరల్ సీఐ సైదారావుతో కూడి మూడు టీంలను ఏర్పాటు చేశారు. కేసును వేగవంతంగా పూర్తి చేసేందుకు రంగంలోకి డాగ్‌స్క్వాడ్‌ను కూడ దించినట్లు పోలీసులు తెలిపారు.

## దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు చర్యలు

నార్నూర్, అక్టోబర్ 31 : దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆరోగ్య విస్తరణాధికారి పవార్ రవీందర్ అన్నారు. మంగళవారం గాదిగూడ మండలం హీరాపూర్ గ్రామంలో గాదిగూడ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రక్త నమూనాలు స్వీకరించారు. అనంతరం డ్రైడే నిర్వహించారు. ఆయన వెంట ఆరోగ్య సహాయకుడు సురేశ్, ఆశ కార్యకర్త జంగుబాయి ఉన్నారు.

# దేశ ఐక్యతను పెంపొందిండానికి పాటుపడాలి



ఎదులాపురం: సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఎస్పీ పోతారం శ్రీనివాస్

ఉట్నూర్, అక్టోబర్ 31 : దేశ ఐక్యమత్యం, సమగ్రతను పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఐటీడీఏ డీడీ దిలీప్‌కుమార్ అన్నారు. సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో అధికారులు, సిబ్బందితో కలిసి మంగళవారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఈఈ రాథోడ్ భీంరావ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పోలీసు ముఖ్య కార్యాలయంలో...

ఎదులాపురం, అక్టోబర్ 31 : జిల్లా కేంద్రంలోని పోలీసు ముఖ్య కార్యాలయంలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వర్టికల్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతదేశ మొదటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞన చేశారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో భక్త ప్రహ్లాద్, సూపరింటెండెంట్లు సంజీవ్, గంగాధర్, రిజర్వ్ సీఐ నవీన్ కుమార్, టీ మురళి, కార్తీక్, సైబర్ సెల్ సీఐ కృష్ణమూర్తి, పెంచాల వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ సీసీ గిన్నెల సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### పాలిటెక్నిక్ కళాశాలలో..

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 31: ఆదిలాబాద్‌లోని సంజయ్‌గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ భరద్వాజ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజ్‌కుమార్, క్రాంతి కుమార్, సుజయ్, రాజన్న, అనిల్ కుమార్ చౌహాన్, శ్రీనివాస్, విజయలక్ష్మి, యశశ్రీ, హేమలత, ప్రవీణ్, సురేష్, సంగీత, రామేశ్వర్ రెడ్డి, రవికుమార్, గజానంద్‌రావ్, మురళీ కృష్ణ, కుమారస్వామి, సంజయ్ సింగ్, సంతోష్, కార్యాలయ సిబ్బంది రాజేశ్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 31: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో రాష్ట్రీయ ఏక్తా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దయాకర్ ఏక్తా ప్రతిజ్ఞ అధ్యాపకులు, విద్యార్థులచే చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అష్రావ్ అలీ పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలి

ఎదులాపురం, అక్టోబర్ 31 : ఆరోగ్య కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజారోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా పీహెచ్‌సీలో ఆరోగ్య కార్యక్రమాలు ఆయుష్మాన్, కేసీఆర్‌కిట్, ఎన్‌సీడీ, మాత శిశు సంరక్షణ వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం 102, 108 అంబులెన్స్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు సలహాలు చేశారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, ఎన్‌హెచ్‌ఎం అధికారి అనిల్ కుమార్, గణాంకాల అధికారి బ్రహ్మానంద రెడ్డి, 108,102 అంబులెన్స్ సిబ్బంది, ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పీజీ చదువుకు వెళ్తున్న వైద్యులకు సన్మానం



వైద్యులను సన్మానిస్తున్న డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

ఎదులాపురం,అక్టోబర్31: ఆదిలాబాద్ నుంచి పీజీ ఉన్నత చదువుకు వెళ్తున్న డాక్టర్ మెట్‌పెల్లివార్ శ్రీకాంత్, డాక్టర్ గడపలే రాహుల్‌కు తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయ సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, డీఐవో వైసీ శ్రీనివాస్, డీఎంవో ఎం శ్రీధర్‌లు కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఉన్నత చదువులు అభ్యసించి మళ్లీ జిల్లా ప్రజలకు సేవలు అందించాలని డీఎంహెచ్‌వో వారిని కోరారు. జిల్లా ప్రజలకు అందించిన సేవలు ఎన్నటికి మరిచిపోలేనమని బదిలీపై వెళ్తున్న వైద్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు విజయ్, వంశీ, శ్రీకాంత్, శ్యామ్, ప్రవీణ్, సుచల, ఇష్పాత్, కిరణ్, సందీప్, హరీష్, హిమబిందు, టీఎంపీహెచ్ఈయూ అధ్యక్షుడు బండారి కృష్ణ, ఫార్మాసిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు విఠల్ పాల్గొన్నారు.

## ప్రచార వాహనాల శబ్ధాలను పరిమితికి మించి పెంచరాదు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 31: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఏర్పాటు చేసిన ప్రచార వాహనాల్లో సౌండ్ సిస్టం పరిమితికి పెంచరాదని టూటౌన్ సీఐ అశోక్ సూచించారు. మంగళవారం వన్‌టౌన్ సీఐ సత్యనారాయణతో కలిసి టూటౌన్ సమీపంలో ప్రచార వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.